
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
మంగళవారం | 28 | ఏప్రిల్ | 2026 ◆ పేజీలు : 5

# ఇంగ్లీష్ సాధన తోనే ఉజ్వల భవిష్యత్తు డాక్టర్ మట్టా

- రెండో ఏడాది ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ

**సత్తుపల్లి ఏప్రిల్27(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు వేసవి సెలవులు దృష్ట్యా, గత ఏడాది స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ శిబిరం విజయవంతం కావడంతో ఈ సంవత్సరం కూడా విద్యార్థులకు ఉచితంగా స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ ఎంతో ఉపయోగత్తరం అని, విద్యార్థులకు వేసవి సెలవులు వృధా కాకుండా, ఇంగ్లీష్ విలువ భవిష్యత్తులో చాలా ఉంటుంది కాబట్టి, విద్యార్థులకు ఇంగ్లీష్ నాలెడ్జ్ చాలా అవసరమని అన్నారు. మన సత్తుపల్లి..మన మట్టా స్పోకెన్ ఇంగ్లీష్ కోచింగ్ సెంటర్ వల్ల విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతగానో

మిగతా 2 లో...






# డిజిటల్ జనగణనకు ఖమ్మం జిల్లా సిద్ధం

- స్వీయ నమోదు ద్వారా ఖచ్చితమైన సమాచారం – ప్రజలు చురుకుగా పాల్గొనాలి
- సమ్మర్ యాక్షన్ ప్లాన్ అమలు
- ప్రభుత్వం-ప్రజల మధ్య వారధిగా మీడియా పాత్ర కీలకం

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లాలో జన గణనను డిజిటల్ విధానంలో సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టరెట్ లో జనగణన పై కలెక్టర్ మీడియా సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ 2017 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన తాను భూపాలపల్లి, జగిత్యాల, ములుగు జిల్లాల్లో పనిచేసి ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో విధులు నిర్వహిస్తున్నానని తెలిపారు .జిల్లాలో ప్రతి ప్రభుత్వ పథకం అర్హులైన వారికి పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.జనగణన ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, ముఖ్యంగా స్వీయ నమోదు (సెల్ఫ్ ఏనుమేరేషన్ ) ద్వారా ఖచ్చితమైన వివరాలు నమోదు చేయాలని

మిగతా 2 లో...

# ఫిన్లాండ్ విద్యా విధానం పై అధ్యయనం....

- 40 మంది...ఆరు రోజులు విద్యా పరిశీలన.
- జిల్లా నుంచి ముగ్గురు పర్యటన నూతన కలెక్టర్ ను కలిసిన ఫిన్లాండ్ బృందం.



**నేలకొండపల్లి, ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి:** ఫిన్లాండ్ లో విద్యా విధానం తీరు ను పరిశీలించేందుకు రాష్ట్రం నుంచి పరిశీలన బృందం వెల్లింది... ఈనెల 18 నుంచి 26 వరకు పర్యటించింది. 40 మంది ఆరు రోజుల పాటు ఫిన్లాండ్ లో విద్యా తీరు ను పరిశీలించారు. బృందం లో ఖమ్మం జిల్లా నుంచి నేలకొండ పల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, ఖమ్మం జలగం నగర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్యామ్సన్, ముదిగొండ మండలం వల్లాపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ లు ఉన్నారు. ఆరు రోజుల పాటు జరిగిన ఫిన్లాండ్ పర్యటన లో అక్కడి ప్రాథమిక పాఠశాల (లోయర్ సెకండరీ) మరియు హ్యాయర్ సెకండరీ పాఠశాలలను సందర్శించారు. అక్కడి విద్యా విధానం ను క్షేత్ర స్థాయిలో గమనించారు. టీచర్ ట్రైనింగ్ కాలేజీ ని పరిశీలించారు. అక్కడి విద్యా విధానం, సౌకర్యాలు, ఐసీటీ వినియోగించుకుంటున్న

మిగతా 2 లో...

## చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు...

# అక్రమ వెంచర్ పై చర్యలు.?

- 80% ప్లాట్లు అమ్మకాలు జరిగిన తర్వాత ఫ్లెక్సీ ఏర్పాటు
- భారీగా నష్టపోయిన కొనుగోలు దారులు
- మండలంలో ఇలాంటి వెంచర్లు ఎన్ని ఉన్నాయో.?
- ఎంతమంది కొను గోలుదారులు నష్ట పోయారో.?
- అధికారుల ఉదాసీనతపై పలువురు మండిపాటు
- ఇదిగో వస్తున్న అదిగో వస్తున్న అంటూ రియల్టర్ నాటకం.?
- ఇది రియల్టర్ నాటకమా.. అధికారుల నిర్లక్ష్యమా.? తెలియాలి..

మండల కేంద్రంలో వైరా - జగ్గయ్యపేట ప్రధాన రహదారిలో ఇండియన్ పెట్రోల్ బంక్ పక్కన అనుమతి లేకుండా అక్రమ వెంచర్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ వెంచర్లో 80% శాతం ప్లాట్లు కూడా అమ్మకాలు జరిగిన తర్వాత ఇప్పుడు "అనధికార లేఅవుట్" గా సోమవారం ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. ఈ వెంచర్ ఏర్పాటు చేసి ఎంత కాలమైందో అధికారులకు ఇప్పటివరకు తెలియలేదా.? తెలిసిన మనకెందుకులే అని పట్టించుకోలేదా.? ఇప్పుడు అనధికార లేఅవుట్ గా ఫ్లెక్సీ పెట్టడంపై పలువురు అనుమానంతో ఆలోచిస్తున్నారు.

● బోనకల్, ప్రజాజ్యోతి



2 లో..

## ఫిన్లాండ్ విద్యా విధానం పై ఆధ్యయనం....

(మొదటి పేజీ తరువాయి...)

తీరు, ఉపాధ్యాయుల పనితీరు, పరీక్షా విధానం, వృత్తి విద్య, తదితర విషయాలను క్షుణ్ణంగా, నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతినిధి బీ,చలపతిరావు వివరాలను వెల్లడించారు. ఫిన్లాండ్ లో వయుస్సుల వారీగా విద్య ఉంటుంది. ఏర్లీ చైల్డ్ వుడ్ ఎడ్యూకేషన్ మరియు కేర్ అనేది ఒక సంవ్సతరం నుంచి ఐదు సంవత్సరాల వరకు ఉంటుందని ప్రతినిధులు తెలిపారు. ప్రైమరీ విద్య 7 వ సంవత్సరంలో ఒకటో తరగతి లో ప్రారంభమై 6 వ తరగతి వరకు ఉంటుదని తెలిపారు. 7 నుంచి 9 వరకు లోయర్ సెకండరీ అని పిలుస్తారని పేర్కొన్నారు. 9 వ తరగతి అనంతరం అప్పర్ సెకండరీ విద్య లో సాధారణ అప్పర సెకండరీ విద్య లేదా వోకేషనల్ ఎడ్యుకేషన్ కోర్స్ ఉంటాయి. రెండింటిలో విద్యార్ధికి ఇష్టమైన కోర్స్లను ఎంపిక చేసే అవకాశం ఉంది. అలాగే గ్రాడ్యుయేషన్ మరియు మాస్టర్స్ డిగ్రీ లో కూడ ఆప్లైడ్ సైన్సెస్ లో లేదా సాధారణ యూనివర్శిటీ డిగ్రీ లోఎంపిక చేసుకోవచ్చునని తెలిపారు. వీటి తో పాటు వయోజన విద్య మరియు నాన్ ఫార్మల్ విద్య కూడ అందుబాటులో ఉన్నాయి. ఉపాధ్యాయులు స్వయంగా పరిశోధన చేసి స్వీయ ప్రణాళికలు, మెటిరియల్ రూపొందించుకోని విద్యార్ధులకు బోధన చేస్తారు. 9 వరకు ఎటువంటి పబ్లిక్ పరీక్షలు ఉండవు. పది నుంచి పబ్లిక్ పరీక్షలు ఉంటాయి. పాఠశాల నిర్వహణ స్ధానిక మున్సిపాలీటీలీలు సమకూర్చుసాయి. పాదమిక సాయిలో వారానికి రెండు తరగతులు నిర్వహిస్తారు. మ్యూజిక్ క్లాసులు ఆనందంగా నేర్చుకుంటారని తెలిపారు. అక్కడి విధ్యా విధానం... మన విద్యా విధానం కు తేడాలు..అందులో మనం చేయగలిగే విషయాలను ప్రభుత్వం కు నివేదిక ను అందించనున్నట్లు తెలిపారు. నూతన కలెక్టర్ ను కలిసిన బృందం... నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన దివాకర ను బృందం జిల్లా విద్యాశాఖాధికారి చైతన్య జైనీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పర్యటన వివరాలను అక్కడి విధ్యా విధానాల గురించి తెలుసుకున్నారు.

## ఇంగ్లీష్ సాధన తోనే ఉజ్వల భవిష్యత్తు డాక్టర్ మట్టా



(మొదటి పేజీ తరువాయి...)

ఉపయోగపడుతుందని, సత్తుపల్లి పట్టణంలో శిక్షణ కేంద్రంలో విజనరీ డైరెక్టర్ జోనల్ గద్ద రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. గత ఏడాది ఈ శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడంతో ఈ సంవత్సరం వచ్చిందని, విద్యార్థుల్లో చాలా మార్పులు గమనించామని, ఈ సంవత్సరం కూడా విద్యార్థులు అదే విధంగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇంగ్లీష్ భాష పై పట్టు సాధించి, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గాదె చెన్నారావు, గాదె నరసింహారెడ్డి, కంచపోగు గోపాలరావు, ఖమ్మం పాటి రామకృష్ణ, ఇతర నాయకులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేసిన నిందితులకు రిమాండ్

- అక్రమ ఇసుక రవాణాను అరికట్టడానికి కట్టుబడి ఉన్నాం
- బోనకల్ ఎస్సై పొదిలి వెంకన్న

**బోనకల్, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి):** అక్రమ ఇసుక రవాణా చేసిన ముగ్గురు నిందితులను రిమాండ్ కు పంపినట్లు బోనకల్ ఎస్సై పొదిలి వెంకన్న తెలిపారు. బి.ఎన్.ఎస్. చట్టంలోని సెక్షన్ 318(4) మరియు 3(5) కింద ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి నమోదు చేయబడిన క్రైమ్ నెం. 62/2026 కేసులో, ఈ నేరంలో పాల్గొన్న నిందితులపై పోలీసులు చర్యలు తీసుకున్నారు. ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని, అవసరమైన చట్టపరమైన లాంఛనాలను పూర్తి చేశారు. అనంతరం, వారిని న్యాయస్థానం ముందు హాజరుపరిచి, జ్యుడీషియల్ కస్టడీకి రిమాండ్ చేశారు. అక్రమ ఇసుక రవాణాను అరికట్టడానికి తాము కట్టుబడి ఉన్నామని పోలీస్ శాఖ పునరుద్ఘాటిస్తోందనీ అన్నారు. అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని బోనకల్ ఎస్సై పోదిలి వెంకన్న హెచ్చరించారు.

# డిజిటల్ జనగణనకు ఖమ్మం జిల్లా సిద్ధం

(మొదటి పేజీ తరువాయి...)

ప్రజలను కోరారు.జన గణన రెండు దశల్లో జరుగుతుందని, మొదటి దశ హౌస్ లిస్టింగ్ లో స్వీయ గణన ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 2651 హౌస్ లిస్టింగ్ బ్లాకులు గుర్తించామని,ప్రతి బ్లాక్‌లో సుమారు 300 ఇళ్లు,800 జనాభా ఉంటుందని వివరించారు. ఈ ప్రక్రియ కోసం 2669 మంది ఎన్యుమరేటర్లు, 485 మంది సూపర్వైజర్లను (రిజర్వ్‌తో సహా) నియమించామని తెలిపారు.స్వీయ నమోదు కోసం se.census.gov.in పోర్టల్‌లో కుటుంబంలోని ఒక సభ్యుడు లాగిన్ అయి వివరాలు నమోదు చేయవచ్చని తెలిపారు. నమోదు చేసే సమయంలో అత్యంత జాగ్రత్తగా వివరాలు నమోదు చేయాలని, ఒకసారి నమోదు చేసిన తరువాత సవరణకు అవకాశం ఉండదని సూచించారు. నమోదు చేసిన మొబైల్ నంబర్‌కు 11 అంకెల సంఖ్య వస్తుందని, ఆ సంఖ్యను ఎన్యుమరేటర్‌కు అందజేయాలని తెలిపారు.ఏవైనా తప్పులు ఉంటే ఎన్యుమరేటర్ ద్వారా మాత్రమే సవరించుకోవచ్చని స్పష్టం చేశారు.డిజిటల్ విధానంలో జరుగుతున్న ఈ జనగణనలో డేటా గోప్యతకు పూర్తి భద్రత ఉంటుందని, స్వీయ నమోదు ద్వారా వేగవంతంగా,ఖచ్చితమైన డేటా సేకరణ సాధ్యమవుతుందని చెప్పారు.జన గణన 2027 కోసం జిల్లాలో అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని, స్వీయ నమోదు చివరి తేదీ మే 10 అని తెలిపారు. సాధారణంగా నివసించే ప్రదేశంలోనే ప్రజలు నమోదు కావాలని సూచించారు.సోమవారం ఉదయం ఉప ముఖ్యమంత్రి స్వీయ నమోదు పూర్తి చేసినట్లు తెలిపారు.ప్రభుత్వం, ప్రజల మధ్య మీడియా వారధిగా కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.వేసవి చర్యల ప్రణాళిక అమలు గురించి మాట్లాడుతూ, జిల్లాలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజల కోసం ప్రధాన ప్రాంతాల్లో తాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచామని, వేడి ప్రభావం తగ్గించేందుకు అవసరమైన సూచనలు ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు. ఆరోగ్యం, విద్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని, సంక్షేమ హాస్టళ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ఫీల్డ్ స్థాయి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటా మని పేర్కొన్నారు.జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు లేవని,ఈ రోజు 110 లోడ్లు జిల్లాకు చేరాయని తెలిపారు. సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, లాజిస్టిక్ సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు.ఈ మీడియా సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి,సీపీఓ, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు...

# అక్రమ వెంచర్ పై చర్యలు.?

**మండల కేంద్రంలో వైరా - జగ్గయ్యపేట ప్రధాన రహదారిలో ఇండియన్ పెట్రోల్ బంక్ పక్కన అనుమతి లేకుండా అక్రమ వెంచర్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ వెంచర్లో 80% శాతం ప్లాట్లు కూడా అమ్మకాలు జరిగిన తర్వాత ఇప్పుడు "అనధికార లేఅవుట్" గా సోమవారం ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. ఈ వెంచర్ ఏర్పాటు చేసి ఎంత కాలమైందో అధికారులకు ఇప్పటివరకు తెలియలేదా.? తెలిసిన మనకెందుకులే అని పట్టించుకోలేదా.? ఇప్పుడు అనధికార లేఅవుట్ గా ఫ్లెక్సీ పెట్టడంపై పలువురు అనుమానంతో ఆలోచిస్తున్నారు.**




**● బోనకల్, ప్రజాజ్యోతి**

- 80% ప్లాట్లు అమ్మకాలు జరిగిన తర్వాత ఫ్లెక్సీ ఏర్పాటు
- భారీగా నష్టపోయిన కొనుగోలు దారులు
- మండలంలో ఇలాంటి వెంచర్లు ఎన్ని ఉన్నాయో.?
- ఎంతమంది కొనుగోలుదారులు నష్ట పోయారో.?
- అధికారుల ఉదాసీనతపై పలువురు మండిపాటు
- ఇదిగో వస్తున్న అదిగో వస్తున్న అంటూ రియల్డర్ నాటకం.?
- ఇది రియల్డర్ నాటకమా.. అధికారుల నిర్లక్ష్యమా.? తెలియాలి..

**››› సామాన్యుడి కలలను కొల్లగొడుతున్న రియల్ ఎస్టేట్ మోసం...**

మండలంలో అక్రమ వెంచర్ల దందా జడలు విప్పి నాట్యం చేస్తుంది "అన్ని అనుమతులు ఉన్నాయంటూ, "డీటీసీపీ క్లియర్", ఇదిగో వచ్చేసింది, "త్వరలో డెవలప్ మెంట్ పూర్తి" అంటూ మోసపూరిత ప్రచారాలతో సామాన్యుడిని మాటల గారడీతో వలలో వేసి, అసలు ఎలాంటి చట్టబద్ధత లేని భూములను కోట్లకు అమ్మేస్తున్నారు. కష్టార్జిత ధనం పెట్టి ప్లాటు కొనుగోలు చేసిన తర్వాతే నిజం బయటపడుతోంది. అది పూర్తిగా అక్రమ వెంచర్ అని, అనుమతులు లేవని. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు అంతా ముగిసిన తర్వాత, అవి అక్రమ వెంచర్లని, వాటిని కొనుగోలు చేయవద్దని అధికారులు ఫ్లెక్సీలు ఏర్పాట్లకు సిద్ధమవుతారు. నిబంధనల ప్రకారం పలు వసతుల నిమిత్తం పంచాయతీలకు ఇవ్వాల్సిన 10 శాతం భూమిని కూడా అప్పగించకుండా యదేచ్ఛగా వెంచర్ల ఏర్పాటు జరుగుతున్నా అధికారులకు మాత్రం ఆ విషయం తెలియదట! ఇది కేవలం నిర్లక్ష్యమేనా? అంటూ అధికారుల తీరుపై ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

**››› మండలంలో ఎక్కడ ఏ వెంచర్ వేస్తున్నా అధికారులది ఇదే తీరు..**

వెంచర్లకు ఎటువంటి అనుమతులు అయితే ఉండవు. కానీ, రంగుల కాగితాలపై హంగులతో కూడిన సౌకర్యాలు చూపిస్తూ, ఆకర్షణీయంగా లేఅవుట్లను తయారు చేస్తూ అనుమతులు లేని వెంచర్లలో అధిక ధరలకు అమ్మకాలు జరుపుతూ రియాల్టర్లు అక్రమార్జనకు తెర లేపుతున్నా అధికారుల నుంచి ముందస్తు స్పందన మాత్రం ఉండదు. ప్లాట్ల అమ్మకాలు జరిగిన తర్వాత మాత్రం ఇవి అక్రమ వెంచర్లంటూ ఫ్లెక్సీల ఏర్పాటు చేయడం అధికారుల ఉదాసీన వైఖరికి నిదర్శనం అంటూ పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

**››› తక్షణ చర్యలు అవసరం...**

మండల స్థాయిలో అన్ని వెంచర్లపై సమగ్ర సర్వే చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. అక్రమ వెంచర్ల ఏర్పాట్లను అడ్డుకోకపోతే, ఇది మరింత పెద్ద ఆర్థిక మోసంగా మారి కొనుగోలుదారుడు ఆర్థికంగా, మానసికంగా కృంగిపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా అధికారులు కళ్లెదుట జరుగుతున్న ఈ రియల్టర్ల అక్రమ దందాపై ఉదాసీన వైఖరిని విడనాడి సామాన్యుడి విశ్వాసాన్ని కాపాడాల్సిన అవసరం ఉన్నదని పలువురు కోరుతున్నారు.



# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**సత్తుపల్లి ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి )** వ్యవసాయ కళాశాల అశ్వరావుపేట అసోసియేట్ డీన్ డా జె. హేమంత కుమార్ గారి ఆధ్వర్యంలో, కొత్తూరు గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం ప్రారంభోత్సవం సోమవారం ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన విభాగంలో ప్రొఫెసర్ మరియు హెడ్ డాక్టర్. ఐ. వీ. శ్రీనివాస రెడ్డి, డా. జంబమ్మ, శ్రీమతి డి.స్రవంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ. వి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తక్కువ యూరియా వాడడం వలన కలిగే నష్టాలు,సాగు ఖర్చు గురించి, అధిక రసాయనాలను వాడడం వల్ల ప్రకృతిలో కలిగే అవంకృతులను రైతులకు వివరించారు. అలాగే ఆయిల్ పామ్, ఇతర ఉద్యాన పంటల సాగులో రైతులకు సలహాలు, మార్కెటింగ్ అంశాలపై అవగాహన కల్పించారు.డా. జంబమ్మ సేంద్రియ పద్ధతులను పాటించి వారి ఆరోగ్యంతో పాటు ఇతరుల ఆరోగ్యాన్ని కాపాడే అవకాశం రైతుల చేతిలోనే ఉందని అన్నారు. తదుపరి వారు యాంత్రీకరణ, వ్యవసాయ పనిముట్లు వాటి వలన వ్యవసాయ కూలీల శ్రమను తగ్గించి, దిగుబడిని పెంచవచ్చని తెలియజేశారు. డి. స్రవంతి మాట్లాడుతూ మార్కెట్లో గిరాకీ ఉన్న పంటలను, వరి విత్తనాలను సాగు చేసుకోవాలని, భివిష్యతరాలకు మనం ఇచ్చే అస్తి ఆరోగ్యకరమైన నేల, నీరు మరియు పర్యావరణం అని అన్నారు. శాస్త్రవేత్తలు విశ్వవిద్యాలయం ప్రతిపాదించిన ఆరు అంశాలను గురించి క్లుప్తంగా రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి వ్యవసాయ సహాయ సంచాలకులు వి.శ్రీనివాస్ రెడ్డి , మండల వ్యవసాయ అధికారి వై శ్రీనివాస్ రావు, మండల ఉద్యాన శాఖ అధికారి జి. శ్రావణి, వ్యవసాయ విస్తరణ అధికారులు డి నరేష్, కే. ఆశాజ్యోతి, ఎస్. అనూష, ఐ. సాయి వాసంతి, సర్పంచ్ ఇనంపూడి శ్రీనివాస్ రావు, ఉప సర్పంచ్ గొర్ల మారి రామ్మోహన్ రావు, పంచాయతీ సెక్రెటరీ డి. పద్మ, విద్యార్థులు, రైతులు పాల్గొని విజయవంతం చేశారు.



## సుశీలమ్మ వర్ధంతి సభను జయప్రదం చేయండి

- సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనంద రావు



**బోనకల్, ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి ):** సిపిఐ సీనియర్ నాయకులు, అమరజీవి తూము ప్రకాష రావు సతీమణి, రాయన్నపేట మాజీ సర్పంచ్ తూము సుశీలమ్మ ప్రధ మ వర్ధంతి సభను ది 28.04. 2026 న రాయన్నపేట తూము ప్రకాష్ రావు భవన్ లో ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు తెలిపారు. ఈ వర్ధంతి సభకు సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు గాంధీ తదితరులు పాల్గొనను న్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐ శాఖ కార్యదర్శిలు, మండల కార్యవర్గ సభ్యులు, సానుభూతిపరులు, ప్రకాష రావు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయగలరని ఆయన కోరారు.

## ప్రజల నమ్మకమే బిఆర్ఎస్ పార్టీ బలం

- ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- రెపరెపలాడిన గులాబీ జెండా • సంతోషంలో బోనకల్ మండల బిఆర్ఎస్ క్యాడర్
- కేసీఆర్ నాయకత్వానికి మద్దతుగా నినాదాలు
- రైతు సమస్యలపై గళమెత్తిన బిఆర్ఎస్ నేతలు
- బోనకల్ మండల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- మాజీ జెడ్పిటిసి బానోతు కొండ





**బోనకల్లు, ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి ) :**ప్రజల నమ్మకమే బిఆర్ఎస్ పార్టీ బలమని, ప్రజల ఆశీర్వాదాలతో మరల బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని, కెసిఆర్ నాయకత్వానికి రాష్ట్రంలో ప్రజలు మరల పట్టం కడతారని బోనకల్ మండల మాజీ జెడ్పిటిసి బానోతు కొండ అన్నారు. మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా పార్టీ జెండాను ఆవిష్కరించి, కేసీఆర్ నాయకత్వానికి మద్దతుగా కార్యకర్తలు నినాదాలు చేశారు. మండల కేంద్రం గులాబీ రంగులో ముస్తాబై పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి, ప్రస్తుత బోనకల్ ఉప సర్పంచ్ బానోతు కొండ మాట్లాడుతూ... ప్రజల నమ్మకమే పార్టీ బలమని, ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. బోనకల్ మండల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.రైతు సమస్యలపై స్పందిస్తూ, ప్రభుత్వం వెంటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఎకరాకు 40–50 క్వింటాల దిగుబడి వస్తున్న నేపథ్యంలో రైతుల వద్ద ఉన్న ప్రతి గింజను మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. అనంతరం జై తెలంగాణ కెసిఆర్ నినాదాలతో మార్మోగాయి.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ బోనకల్ గ్రామ అధ్యక్షుడు గుండపనేని సుధాకర్ రావు, కార్యదర్శి తెల్లూరి రమేష్, వార్డు సభ్యులు షేక్ మీరా సాహెబ్, మరీదు శేషు, అంతోటి శ్రీను, పుల్లారావు, సైదా నాయక్, మురళి, అంతోటి నాగ కృష్ణ, షేక్ బజ్జీ, జె. శివ, విజయ్ నారాపోగు , అంతోటి రవిప్రసాద్, అంతోటి గోపీనాథ్, ఏటూరి అచ్యుత్, పవన్ తదితర నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## ఖమ్మం జిల్లా కి నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన, దివాకర టీ.ఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినటీడబ్ల్యూజెఎఫ్ హెచ్ 2843 ఖమ్మం జిల్లా కమిటి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**ఖమ్మం నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన దివాకర టీ.ఎస్ కి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన,టీడబ్ల్యూజెఎఫ్ హెచ్–2843 ఖమ్మం జిల్లా కమిటీ.ఈ సందర్భంగా అధ్యక్ష,కార్యదర్శులు నానబాల రామకృష్ణ, అర్వపల్లి నగేష్ మాట్లాడుతూ, 2017 లో ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు ఎటువంటి మచ్చ లేకుండా, పలు జిల్లాలలో పనిచేసి ఖమ్మం జిల్లా లో పదవి బాధ్యతలు చేపట్టిన, కలెక్టర్ దివాకర కి శుభాకాంక్షలు తెలియజేసారు.బాధ్యతలు నిర్వర్తించిన,ప్రతి జిల్లాని ఎంతో సర్వాంగ సుందరంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లారు.అదేవిధంగా మా ఖమ్మం జిల్లాని కూడా హైదరాబాద్ కి ధీటుగా మరో హైదరాబాద్ గా మీరు సుపరిపాలన అందించి,ముందుకు తీసుకెళ్తారని ఆశిస్తున్నాను అని అన్నారు.మా జర్నలిస్టు లు సమాజానికి నాలుగో స్తంభంగా ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధి లాగా పని చేస్తున్నారు. జర్నలిస్టులకు దక్కాల్సిన 23.02 ఎకరాల భూమి కేటాయించారు.అట్టి భూమిని ఇండ్ల స్థలాలుగా ఇప్పించాలని,అదేవిధంగా హెల్త్ కార్డులు, జర్నలిస్టుల పిల్లలు ప్రైవేట్ స్కూళ్లలో విద్యను అభ్యసిస్తున్నారు,ఫీజులో రాయితీని మీ చొరవతో కల్పించాల్సిందిగా కోరుతూ,బడుగు, బలహీన వర్గాలకు, మీరు ఎప్పుడూ చేదోడు వాదోడుగా,పేదల పెన్నిధిగా ఉండాలని,కోరారు.ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజెఎఫ్ హెచ్–2843 కోశాధికారి వేముల కొండ రమేష్,ఉపాధ్యక్షులు కందరబోయిన నాగకృష్ణ, భద్రాద్రి కొత్తగూడెం కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు,టీబీజేఏ జిల్లా కార్యదర్శి కాసోజు శ్రీధర్,టిడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షులు గంటేల కుమార్,టీబీజేఏ నగర సహాయ కార్యదర్శి చిన్నంశెట్టి రాంబాబు,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లిలో ఎరువుల దుకాణాల బంద్ విజయవంతం



**కారేపల్లి, ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి :** తెలంగాణ ఫెర్టిలైజర్స్, ఫెస్టిసైడ్ అండ్ సీడ్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 27న రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన బంద్ పిలుపులో భాగంగా సింగరేణి మండలంలో సోమవారం ఎరువుల దుకాణాలు బంద్ విజయవంతమైంది.తమ సమస్యలతో పాటు ,రైతుల సమస్యల పరిష్కారం, ప్రయోజనాల కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంఘ నాయకులు తెలిపారు. ఎరువుల సరఫరాలో రవాణా చార్జీల భారం దుకాణదారులపై పడకుండా ప్రభుత్వం హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.కంపెనీలే నేరుగా దుకాణాలకు ఎరువులు సరఫరా చేయాలని, అదనపు కిరాయిల భారం లేకుండా చూడాలని కోరారు.అలాగే ఎరువుల కొనుగోలుకు లింకులు విధించడం వల్ల రైతులు, డీలర్లపై అదనపు భారం పడుతోందని విమర్శించారు. లింకులు లేకుండా ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాలని, వ్యవసాయ సీజన్‌కు సరిపడా ఎరువులను కొరత లేకుండా ప్రైవేట్ దుకాణాలకు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బంద్ కారణంగా మండలంలోని పలు దుకాణాలు బంద్ లో పాల్గొనగా, వ్యవసాయ కార్యకలాపాలు నిలిచిపోయాయి.ఈ కార్యక్రమంలో డీలర్లు సురేందర్ మనియార్, రావూరి కిషన్ రావు, భాగం నాగేశ్వరావు, అజ్మీరా నాగేశ్వరావు, అజ్మీర నరేన్, ముక్క సీతారాములు, కాటేపల్లి కార్తీక్, ఆంగోత్ వినోద్ కుమార్, గుగులోత్ మోహన్, గణేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ ఓ పుట్టినరోజు వేడుకలు

**కారేపల్లి, ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పంచాయతీ అధికారి మల్లెల రవీంద్ర ప్రసాద్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. సింగరేణి మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వారు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, మీడియా మిత్రులు కలిసి ఎంపీఓ పుట్టినరోజు సందర్భంగా సోమవారం ఆయనను శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు భూక్యా రంజిత్ కుమార్, సర్పంచులు ధారావత్ మంగీలాల్, మాలోత్ లలిత బావసింగ్,గుమ్మడి సందీప్, భూక్య బాలు, హౌసింగ్ ఏఈ నాగేంద్రబాబు, స్వప్న, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాజశేఖర్, సింగరేణి మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు జి నెహ్రూ,పంచాయతీ కార్యదర్శులు, ఆఫీస్ సిబ్బంది, మీడియా మిత్రు లు అధిక సంఖ్యలో పాల్గొని ఎంపీఓ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



# రైల్వే కాలనీ లో ఘనంగా బిఆర్ఎస్ 26వ ఆవిర్బవ వేడుకలు

- జై కెసిఆర్ జై బిఆర్ఎస్ అంటు నినాదలు



**చింతకాని ఏప్రిల్27ప్రజాజ్యోతి ప్రతినిధి** :బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిష్కరణ దినోత్సవం సందర్భంగా రైల్వే కాలనీ గ్రామంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పరిటాల యలమంద గారు మండల నాయకులు వంకాయలపాటి లచ్చయ్య గారు కోపూరి నవీన్ గారు వంకాయలపాటి అంబటి వెంకటి సత్యనారాయణ గారు ముక్కిడి ఎంకన్న సంజీవరావు నాగేశ్వరావు వెంకటేశ్వర్లు నాగరాజు రాము నారాయణ సంజయ్ వార్డ్ మెంబర్ మేడారమణ నాగేశ్వరరావు పాల్గొనడం జరిగినది.

# తిర్లాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- గులాబీ జెండా ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్



**చింతకాని ఏప్రిల్27ప్రజా జ్యోతి ప్రతినిధి:** చింతకాని మండలం పరిధిలో తిర్లాపురం గ్రామంలో సోమవారంనాడు ఏప్రిల్ 27న ఉదయం 8:30కు తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ26వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగాతిర్లాపురం బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గోగుల నరసింహారావు, బండి రామారావు, తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో బండి సైదులు మడిపల్లి సైదులు మడుపల్లి శ్రీనివాసరావు, మడిపల్లి మంగరావు, సువర్ణ కంటి శ్రీనివాసరావు, సువర్ణ కంటి నాగేశ్వరావు, తుడుం వెంకటేశ్వర్లు, మరీదు లక్ష్మణ్, మరీదు మధు, చాపల మడుగు జోగయ్య, దారెల్లి గోపాల్ రావు, ఐతం రమేష్, గోగుల రామ్మూర్తి, గోగుల నవీన్, మరీదు భూపతి రావు, రావట్ల వెంకటేశ్వర్లు, గోదప్రసాద్, గోగుల ఫకీరయ్య, బండి గోపీనాథ్, ఐతం డోము , తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు బావిలో పడి బాలుడు మృతి



**కారేపల్లి, ఏప్రిల్ 27 ప్రజాజ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని పేరేపల్లి గ్రామానికి చెందిన బచ్చలకూర దీపక్ శ్రీనాథ్ ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పేరెపల్లి గ్రామానికి చెందిన బచ్చలకూరి వెంకన్న పేరేపల్లి గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్నాడు. ఆయనకి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు సంతానము కలరు. కుమారుడు ఐదో తరగతి చదువుతున్నాడు, వేసవి సెలవులు కావడంతో సోమవారం తల్లి మంజులతో కలిసి వారికున్న మేకలు కాపునకు వెళ్ళినాడు, తల్లి మేకల వెంట దూరంగా ఉండటంతో అతనికి దాహం వేయడం వలన దగ్గర్లో ఉన్న బావిలోకి దిగి ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందాడని గ్రామస్తులు తెలిపారు. ఈ సమాచారం తెలుసుకున్న కారేపల్లి పోలీస్ వారు సంఘటన స్థలమునకు చేరుకొని కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. విద్యార్థి చనిపోవడంతో ఆయన కుటుంబ సభ్యులు రోదిస్తున్నారు. వారి రోదనలతో పేరేపల్లి గ్రామమంతా విషాద ఛాయలు అమలుకున్నాయి.

# కలెక్టర్ కు టియుడబ్ల్యూజే (ఐజేయు) అభినందనలు

- పుష్పగుచ్చం అందజేసి మర్యాదపూర్వక భేటీ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్ గా సోమవారం బాధ్యతలు చేపట్టిన టీఎస్ దివాకరకు టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు,పలువురు జర్నలిస్టులు అభినందనలు తెలిపారు. జిల్లా సమీకృత కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో పుష్పగుచ్చం అందజేసి పూర్వకంగా భేటీ అయ్యారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు.జర్నలిస్టులు,జర్నలిస్టు యూనియన్ నాయకులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అభివృద్ధికి సహకరించాలని,సూచనలు,సలహాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకట్రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మైస పాపారావు, జిల్లా నాయకులు వనం వెంకటేశ్వర్లు,తాళ్లూరి మురళీకృష్ణ, ఖమ్మం నగర కమిటీ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాసరావు,కార్యదర్శి నంచర్ల జనార్ధన చారి,ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామ పురుషోత్తం, జిల్లా ఉపాధ్యక్షులు మొయినుద్దీన్, సూర్య సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు గోపాల్, సురేష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కోట మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో గల షాపుల బహిరంగ వేలం



**కారేపల్లి, ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం ఉసిరికాయల పల్లి పంచాయతీ పరిధిలో కొలువై ఉన్న కోట మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో గల దుకాణాల సముదాయానికి సంబంధించి ఈ నెల 29వ తేదీన ఆలయ ప్రాంగణంలో సంవత్సరం పాటు షాపుల నిర్వహణకు బహిరంగ వేలం నిర్వహించబడుతుందని దేవాదాయ శాఖ ఈవో కె.వేణుగోపాలచార్యులు, ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ పర్ష పట్టాభి రామారావు లు అన్నారు. కోట మైసమ్మ దేవాలయం వద్ద సోమవారం మాట్లాడుతూ కోటమైసమ్మ అమ్మవారి దేవస్థానము, ఉసిరికాయలపల్లి గ్రామం, సింగరేణి మండలం, షాపుల లీజు ఒక సంవత్సరమునకు 01-05-2026 తేదీ 30-04-2027 వరకు ఇవ్వనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి ఈనెల. ఏప్రిల్ 29బుధవారం మధ్యాహ్నం 2-00 లకు బహిరంగ వేలంపాట దేవస్థాన ప్రాంగణంలో నిర్వహించబడును. ఆసక్తిగలవారు డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొనాలని కోరారు.ఈ బహిరంగ వేలం దేవాదాయ ధర్మదాయ శాఖ చట్టం 30/87 ప్రకారం కమిషనర్, దేవాదాయ శాఖ, హైద్రాబాద్ ఆమోదపు ఉత్తర్వులు లోబడి నిర్వహిస్తారన్నారు.ఈ వేలంపాటలో పాల్గొనువారు ముందుగా డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనవలసి ఉంటుందన్నారు. హెచ్చు పాటదారులు తమ సొంత ఖర్చులతో రూ100/- నాన్ జ్యూడిషియల్ స్టాంప్ పేపర్ పై లీజ్ డీడ్ అగ్రిమెంట్ వ్రాసి రిజిస్ట్రేషన్ చేయవలెను. ఇద్దరు సాక్షి సంతకములు విధిగా చేయవలెనని వారు పేర్కొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్ దంపతులు



**బోనకల్, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి):** బోనకల్ మండల కేంద్రంలో సోమవారం మంద వారి వివాహ రిసెప్షన్ వేడుక ఘనంగా జరిగాయి. మంద కుటుంబరావు - లలిత దంపతుల కుమారుడు నవీన్, రజితల వివాహ వేడుకకు బోనకల్ సర్పంచ్ దంపతులు బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులు నూతన వధూవరులకు పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన దంపతులు నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వారు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ కార్యదర్శి తెల్లూరి రమేష్ తదితరులు హాజరయ్యారు.

# కారేపల్లి లో ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కారేపల్లి, ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సింగరేణి మండల శాఖ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ ముత్యాల సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీలు ఉన్న వీరేందర్, వాంకుడోత్ జగన్, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు లు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అంధకార పరిస్థితిలో ఉన్న సమయములో మనసు చెల్లించిన కెసిఆర్ తెలంగాణ ప్రాంత ప్రజలను అన్ని విధాలుగా నష్టపోతున్నారు. తెలంగాణ ప్రాంతం వెనుకబడి పోతుందని ఆవేదన చెంది 14 సంవత్సరాలు పోరాటం చేసి చివరకు ప్రాణ త్యాగానికి సిద్ధపడి తెలంగాణ సాధించాడు.ఆ త్యాగంతో వచ్చిన తెలంగాణ అన్నిరంగాల్లో ఎంతో అభివృద్ధి చెందింది. మన తెలంగాణ ఫలాలు మనమే అనుభవిస్తున్నాం, ప్రస్తుతం రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో లేకపోయినా కార్యకర్తలు అభిమానులు ప్రజలు ఎలాంటి అధైర్య పడవద్దు . రాబోవు ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ దే ముఖ్యమంత్రిగా మరల మన కెసిఆర్ ఏ ఎన్నిక కాబడతాడు. అప్పటివరకు పార్టీ బలోపేతానికి మనమందరం కృషి చేయాలని వారు పేర్కొన్నారు. ముందుగా తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర పార్టీ జెండా ఎగరవేసి, తెలంగాణ తల్లికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**సత్తుపల్లి ఏప్రిల్27(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి పట్టణంలో భారత రాష్ట్ర సమితి (బిఆర్ ఎస్) పార్టీ 26 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ఆధ్వర్యంలో అన్ని వార్డుల్లో జెండాలు ఎగరవేసి ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ 2001 ఏప్రిల్ 27నాడు జలదృశ్యం లో కేసిఆర్ చేతుల మీదుగా ఆవిర్భవించిన భారత రాష్ట్ర సమితి (బిఆర్ ఎస్) పార్టీ పద్నాలుగు సంవత్సరాల పాటు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమాన్ని నడిపించి,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తో విజయం సాధించింది అని, కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ బాధ్యతలు చేపట్టి భారత దేశంలో నే తెలంగాణ రాష్ట్రం ఎన్నో రంగాల్లో అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దారని అన్నారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ ఎస్ పార్టీ నేతలు కార్యకర్తలు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణంలో ఉన్న అన్ని వార్డుల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పాలేరు ఆర్.సి ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి** ఎత్తిన జెండాను దించకుండా పట్టుదల, నిబద్ధతతో ప్రయాణం చేసి , ఎన్నో కుట్రలు, కుతంత్రాలను ఎదుర్కొని, గమ్యాన్ని ముద్దాడి, సాధించిన స్వరాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగానిగా నిలిపిన ఉద్యమ వీరుడు కేసీఆర్ సారధ్యంలో బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తిచేసుకుని 26వ వసంతంలోకి అడుగిడుతున్నసందర్భంగా. పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రమైన కూసుమంచిలో ఘనంగా నిర్వహించడం జరిగింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎఫ్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఆసిఫ్ పాషా,నాయకులు మల్లిడి వెంకటేశ్వరరావు, బారి రమేష్, ఆడెపు సతీష్, కక్కిరేణి వీరస్వామి, మక్కపల్లి రామకృష్ణ, మంద నాగులు, ఆడెపు వెంకటేష్, అబ్దుల్ అజీజ్, దామళ్ళ ఉపేందర్, గొల్లపూడి శ్రీను, కందుల వెంకన్న, బుర్ర శ్రీను, కొక్కిరేణి గోపి , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెర్టిలైజర్ షాపుల బందు విజయవంతం




**పాలేరు ఆర్.సి ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి** డీలర్లపై ఎరువులు మరియు పురుగు మందుల స్టాక్ పాయింట్ నుండి తీసుకురావడానికి రవాణా ఖర్చులు డీలర్ల పై వేయడంతో దానిని నిరసిస్తూ కూసుమంచి మండలంలోని పురుగుల మందు మరియు ఎరువుల దుకాణ యజమానులు సోమవారం షాపులు బంద్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఫెర్టిలైజర్ షాప్ అసోసియేషన్ ఈసీ మెంబర్ ఎండి రంజాన్ అలీ మాట్లాడుతూ రాష్ట్ర అసోసియేషన్ పిలుపు మేరకు, ఎరువులు మరియు ఫెర్టిలైజర్ షాపుల బంద్ నిర్వహించామని అలాగే నిరసన ప్రదర్శన కూసుమంచి మండల కేంద్రంలో చేపట్టామని ఆయన తెలిపారు. మండల డీలర్ల సంఘం అధ్యక్షులు ఇంటూరి నారాయణ మాట్లాడుతూ కంపెనీలు ఎరువులు, పురుగు మందుల విషయంలో ఏదో ఒక లింకు పెట్టడాన్ని స్వస్తి పలకాలని ఆయన డిమాండ్ చేశారు. కంపెనీ లు అవలంబిస్తున్న విధానం తో రైతులపై అధిక భారం పడుతుందని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్లు శ్యాంసుందర్ రెడ్డి, కన్నయ్య ,తిరుపతిరావు, కూరపాటి సందీప్ ,హరీష్, చెన్నా రెడ్డి ,సుధీర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో బోనాలు సమర్పణ



**కారేపల్లి,ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గంగారం తండా గ్రామపంచాయతీలో ఆదివారం ఎంతో ప్రతిష్టాత్మకంగా భక్తిశ్రద్ధలతో, నియమనిష్టలతో గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సర్పంచ్ నూనావత్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. సోమవారం ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. నూతనంగా ప్రతిష్టించబడిన ముత్యాలమ్మ, గ్రామ దేవత లకు ప్రతి ఇంటి ఆడపడుచులు ఎంతో భక్తితో బోనాలు తయారు చేసి గ్రామమంతా ఊరేగింపుగా కనుల పండగ వచ్చి అమ్మవారికి గ్రామ దేవతలకు బోనాలు చెల్లించి వారి ముక్కులు తీసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ మొత్తం పచ్చటి తోరణాలతో, ఆడపడుచులతో, బంధువులతో ఊరంతా భక్తి భావంతో విరాజిల్లింది. ఈ కార్యక్రమానికి కారకుడైన సర్పంచ్ భూక్య కిరణ్ కుమార్ ను గ్రామస్తులు అభినందించారు.

## రాజుపేటలో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ వేడుకలు



**పాలేరు ఆర్.సి ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి** రాజుపేట గ్రామ పంచాయతీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. గ్రామ కూడలి వద్ద ఏర్పాటు చేసిన జెండా గద్దెపై పార్టీ జెండాను గ్రామశాఖ అధ్యక్షులు సోలిపురం ప్రభాకర్ రెడ్డి ముఖ్య నాయకులు కార్యకర్తల సమక్షంలో ఆవిష్కరించారు. గులాబీ రంగులో ముస్తాబైన జెండా గద్దెపై పార్టీ జెండాను ఎగురవేసి, జై తెలంగాణ మరియు బిఆర్ఎస్ పార్టీ వర్ధిల్లాలి జై కందాల జై సండ్ర అనే నినాదాలతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. సంప్రదాయబద్ధంగా కొబ్బరికాయ కొట్టి, జెండాకు వందనం సమర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, బానోత్ మహేష్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సోలి పురం ప్రభాకర్ రెడ్డి, మాజీ డిసి అధ్యక్షులు వాసంశెట్టి వెంకటేశ్వర్లు, షేక్ జానీ మియా, రాజుల రాములు, తిన్నారా మహేష్, బానోత్ దేశి రామ్, అబ్బనపురి నరసింహ చారి, షేక్ షరీఫుద్దీన్, తుమ్మల శ్రీను, వన్నాపురం వెంకన్న, సాయిని వీరయ్య, బైరిశెట్టి వెంకటేశ్వర్లు, బానోత్ సేటర్ నాయక్, షేక్ జానీ సండ్ర వెంకన్న, కిన్నెర నర్సయ్య, సబ్బు సైదులు, తుమ్మల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీతంపేటలో మిన్నంటిన బిఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు!



**చింతకాని ఏప్రిల్ 27ప్రజాజ్యోతి ప్రతినిధి :** భారత రాష్ట్ర సమితి 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, సీతంపేట బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. గ్రామ శాఖ అధ్యక్షులు పోలూరి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జెండాను ఘనంగా ఆవిష్కరించారు.గులాబీ జెండాలతో సీతంపేట గ్రామం కొత్త శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం, అమరవీరులకు నివాళులర్పించి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు. కార్యకర్తలకు అండగా మేముంటాం: పోలూరి ప్రభాకర్ ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు పోలూరి ప్రభాకర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు:బిఆర్ఎస్ పార్టీ అంటేనే ఒక తిరుగులేని సైన్యం. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే కార్యకర్తలే మా బలం. సీతంపేట గ్రామ పరిధిలో బిఆర్ఎస్ కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా, ఏ సమస్య ఎదురైనా తక్షణమే స్పందించడానికి మేము సిద్ధంగా ఉన్నాం. ప్రతి కార్యకర్తకు అండగా నిలబడేందుకు బిఆర్ఎస్ సైనికులుగా మేము ఎల్లవేళలా ముందుంటాం.అని పేర్కొన్నారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపు.ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని పునరుద్ఘాటించారు.కేసీఆర్ నాయకత్వంలో పార్టీ మరింత ఉన్నత స్థానాలకు చేరుకుంటుందని ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో పాల్గొన్న సీతంపేట గ్రామ బిఆర్ఎస్ ముఖ్య నాయకులు,ప్రస్తుత మాజీ వార్డ్ నంబర్స్,మాజీ ఎఎమ్ సి డైరెక్టర్స్,కార్యకర్తలు మరియు అనుబంధ సంఘాల సభ్యులు జై తెలంగాణ, జై బిఆర్ఎస్ నినాదాలతో హోరెత్తించారు.

## మారబోయిన మధుసూదన్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి

- టిడబ్ల్యూజేఎఫ్ హెచ్ 2843



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క ఆప్త అనుచరులు, కార్యకర్త మారబోయిన మధుసూదన్ అకాల మరణం వార్త తెలిసి మేము తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యాము.మధుసూదన్ పార్టీ పట్ల,నాయకత్వం పట్ల ఎంతో నిబద్ధతతో పనిచేస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారు.ఆయన ఆకస్మిక మరణం పార్టీకి మరియు వారి కుటుంబ సభ్యులకు తీరని లోటు.టిడబ్ల్యూజేఎఫ్ హెచ్2843 సభ్యులందరం వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాము.కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఆ భగవంతుడు కుటుంబానికి ఈ బాధను భరించే మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నాంఅన్నారు.

## తిర్లాపురం గ్రామంలో నూతన వరి కోత మిషన్ ప్రారంభించిన గ్రామ సర్పంచ్



**చింతకాని ఏప్రిల్ 27 ప్రజాజ్యోతి ప్రతినిధి:** చింతకాని మండల పరిధిలో తిర్లాపురం గ్రామంలో రావట్ల రావూట్ల వెంకటేశ్వర్లు గోదా ప్రసాద్ నూతన వరి కోత మిషన్ కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు నూతన వరి కోత మిషన్ కొబ్బరికాయ కొట్టి రిబ్బెను కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.వ్యవసాయంలో యంత్రాల పాత్ర కీలకంగా మారింది. రైతులకు వరి కోత యంత్రాలు వరంగా మారాయి. ఒక ఎకరం వరి పంటను మనుషులతో కోత కోసి ధాన్యంగా మార్చాలంటే ఐదు రోజుల సమయం పడుతుంది. సుమారు 30మంది కూలీలు అవసరం అవుతారు. వారం రోజులు పాటు శ్రమిస్తేనే వడ్లు ఇంటికి వచ్చేవి. అయితే వరి కోత యంత్రాలు రావడంతో గంటలో ఒక ఎకరం పొలాన్ని కోసుకొని ఇంటికి తీసుకువస్తున్నామని రైతులు తెలియపరిచారు . ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు,నాగులవంచ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్లు , బండి సైదులు, మడిపల్లి రామకృష్ణ, గోగుల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఊరూరా రెపరెపలాడిన గులాబీ జెండా.జై కెసిఆర్ అంటు నినాదలు

- ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్బవ దినోత్సవం వేడుకలు
- సమస్యలపై గలామెత్తిన బిఆర్ఎస్ నాయకులు



**చింతకాని ఏప్రిల్ 27ప్రజాజ్యోతి ప్రతినిధి :** భారత రాష్ట్ర సమితి 26 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ రాష్ట్ర నాయకత్వం కేసీఆర్ కెటిఆర్ పిలుపు మేరకు మండలంలో పలు గ్రామాల్లో మండల పార్టీ నాయకులు మరియు బిఆర్ఎస్ గ్రామ శాఖల ఆధ్వర్యంలో గులాబీ జెండా ఎగురవేశారు. గాంధీ నగర్ గ్రామంలో బత్తుల కొండలరావు అధ్యక్షతన మండల నాయకత్వం జెండా ఆవిష్కరించిన అనంతరం రైల్వే కాలనిలో డిజె బాక్స్ లతో సందడి చేసరు. జై కేసీఆర్,జై జై కెటిఆర్ అంటూ నినాదాలు చేశారు. బిఆర్ఎస్ జిల్లా నాయకులుమంకెన రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం 6 గ్యారంటీ లు అమలు చేయలేక ప్రభుత్వం విపలమయ్యిందన్నారు, ఈకార్యక్రమంలో చింతకాని మండల వైస్ ఎం పి పి.గురిజాల హనుమంతురావు,బిఆర్ఎస్ మండల కార్యదర్శి వెంకట రామయ్యా,పిన్నెల్లి శ్రీనివాస్ రావు, వంకాయల పాటి సత్యనారాయణ,వంకాయల పాటి లచ్చయ్య పూర్ణయ్య, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.